# మమత

ఉలాపు బాలకేశవులు




అదొక మిషన్ హాస్పిటల్ పెద్ద ఆవరణలో పచ్చని పచ్చికలో ప్రశాంతమైన వాతావరణంలో నిశ్చలంగా నిల్చున్న చెట్ల మధ్య గంభీరంగా వున్న తెల్లని ఆ భవనాన్ని చూస్తుంటే ఆస్పత్రిలాకాక అభయహస్తంతో నిలిచే మేరీమాత ఆలయంలా కనుపించింది మా ఆంటీ అక్కడ హెడ్ నర్స్ చిన్నప్పటి నుంచి మా పిన్ని అంటే నాకు చాలాఇష్టం. రెండునెలల క్రితమే ఇక్కడకు బదిలీ అయి వచ్చారావిడ. మొదటినుంచి నాకు హాస్పిటల్స్ అన్నా, డాక్టర్లన్నా అయిష్టం.

మా బాబులు రాజా, మధు స్కూల్ కెళ్ళారు నాకు ఏంతోచక పిన్నిని చూద్దామని పించి ఇలా వచ్చాను. అదే మొదటిసారి నేనా హాస్పిటల్ కెళ్ళటం. ఆమె తన డ్యూటి ముగించుకునివచ్చి నాకు హాస్పిటల్ చూపిస్తున్నది. ఇది టి. బి వార్డు, ఇది అవుట్ పేషెంట్సు వార్డ్, ఇది ఆఫీసు రూం, ఇది ప్రసూతివార్డు, ఇది ఆపరేషన్ రూం, ఇది పిల్లలవార్డు, ఇది వేసెక్టమీ ఆపరేషన్‌లు చేసేది .. నిస్సహాయంగా పడుకున్న రోగులను జాలిగా చూస్తూ నడుస్తున్నాము. అది డెడ్ రూమ్. దూరం నుంచి చూపారు ఆంటీ

"ఎవరైనా ఉన్నారా ఆంటీ!" కుతూహలంగా అడిగాను.

'ఒక చిన్నపాపవుంది. రా చూస్తావా?' తల వూపాను రూం తలుపులుతీశారు ఒకమాదిరి గదిలో ఇనుపతీగల మంచం మీద గుడ్డల్లో చుట్టి పడుకోబెట్టి ఉంది మూడేళ్ల పాప శరీరం. తను భూమ్మీదకొచ్చిన పని నెరవేరిందన్నట్లు నిశ్చలంగా నిద్రపోతున్నది ఏ తల్లి కన్న బిడ్డో! మనసంతా బాధగా అయిపోయింది. అలా చూస్తూ, చూస్తూ మళ్ళా చిన్నపిల్లల వార్డ్‌లోకి వచ్చాము. ఉయ్యాలలన్నీ నీట్‌గా వేసిన ప్రక్కలతో వరుసగా వున్నాయి. "కుటుంబ నియంత్రణ ధర్మమా అని డెలివరీ వార్డ్‌లో బెడ్స్, ఇక్కడ ఉయ్యాలలు చాలావరకు ఖాళీగా ఉన్నాయి" ఒక పాపను ఉయ్యాలనుంచి తీస్తూ అన్నారు ఆంటీ. అంతకుముందు ఉయ్యాలలోవున్న పాపలందరినీ తల్లులదగ్గర పడుకోబెట్టారు. ఆంటీ చేతిలోని పాప నిద్రాభంగం కలిగించినందుకు కాబోలు చిరాగ్గా కదిలింది. నాలుగోనెలవచ్చిందనుకుంటాను బొద్దుగా ఉంగరాలజుట్టుతో చిన్న గులాబీరంగు పెదాలతో అందంగాఉంది. తెల్లని ముఖంలో అల్చిప్పలాంటికళ్ళు 'ఎంత బాగుంది ఆంటీ, ఎవరిపాప!' నాకు ఆడపిల్లలంటే చాలా యిష్టం. కాని నాకు ఇద్దరూ మగపిల్లలే.

"ఎవరిపాప కాదు ఆస్పత్రిపాప"

"అంటే"

"అంటే అది అంతే"

"ప్లీజ్! చెప్పండి ఆంటీ ఎందుకలా." నాలో ఆతృత ఉరకలు వేస్తోంది.

"ఈ పాప వెనుక ఒక కథ వుంది. తల్లి పంజాబి యువతి తండ్రి ఆంధ్రా యువకుడు. ప్రేమించాడని కబుర్లు చెప్పాడు వాళ్ళు అనుభవించిన ఆనందానికి ప్రతిఫలం లభించబోతున్నదని తెలిశాక పెళ్ళిచేసుకుంటానని ఇక్కడకు తెచ్చేశాడు. హాస్పిటల్లో చేర్పి డబ్బిచ్చి తల్లిదండ్రికి చెప్పి వస్తానని వెళ్ళిపోయాడు ఈ పాప పుట్టాక నాలుగోజులు

అతనికోసం ఎదురుచూసింది. ఒకరాత్రి అతని పేరు, ఫొటో, వివరాలతో ఉత్తరం వ్రాసి పాప ప్రక్కనపెట్టి ఆత్మహత్య చేసుకుంది. పాపం కదూ...''వింటున్న నాకు ఆశ్చర్యం, బాధతోపాటు ఆపుదామన్నా ఆగని కన్నీరు జలాజలా రాలాయి ఈ పాప పెద్దదైతే ఇంత నిశ్చింతగా నిదురించగలదా ? తనొక అనాధ అని, తనకెవరు అప్పలు, ఆత్మీయులు ఎవరూ లేరని తెలిసిన క్షణంలో భవిష్యత్తులో ఎంత బాధపడుతుందో ? జాలిగా గుండెలకు హత్తుకున్నాను

ఇంటికి వచ్చినా నా ఆలోచనలు నన్ను వదలలేదు. అంతలో పిల్లలిద్దరూ వచ్చారు. ఆలోచిస్తూనే పిల్లలిద్దరూ అన్నాలు తింటూ ఉన్నారు. ''అమ్మా! రఘువాళ్ళింట్లో, చిన్ని పాప ఉందమ్మా ! భలే బాగుంది'' మధూ అన్నాడు.

''అమ్మా! మన యింట్లో పాప లేదుగా ఎలా?'' బిక్కమొహంవేసి అన్నాడు రాజా.

మెరుపులాంటి ఆలోచన వచ్చింది నాకు. పోనీ ఆ పాపను నేనే తెచ్చేసుకుంటే!ఆ భావం నాకో అంతులేని ఆనందాన్ని కలిగించింది. ఎవరైనా కావాలంటే ఆ పాపను యిచ్చేస్తామని అంటీ కూడా చెప్పారు. రవి ఎప్పుడు వస్తారా అని ఆదుర్దాగా ఎదురుచూట్టం ప్రారంభించాను. వారు ఆఫీసు నుండి రాగానే అడిగెయ్యాలి ఎలాగైనా ఆ పాపను తెచ్చుకోవాలి. పాపను స్వంతం చేసుకోవాలన్న కోరిక చాల అర్జెంటుగా చెయ్యాల్సిన పని అనిపిస్తోంది. ఎంత ముద్దుగా ఉంది పాప ! మాకెలాగూ పాపలేదు. చిన్నవాడు రాజాకు అప్పుడే మూడోఏడుకూడా వచ్చింది ఎప్పుడు ఐదవుతుందా, ఎప్పుడు రవి వస్తారా అన్న ఆతృతతో సరిగ్గా ఒక్కపనీ చెయ్యలేక పోయాను

ఎదురు చూసిన సాయంత్రం మెల్లగా వచ్చింది. రవి వస్తూనే ఇద్దరు స్నేహితులను వెంటేసుకుని వచ్చాడు. టిఫిన్ తిని మళ్ళా తయారౌతున్న వారిని చూస్తుంటే నాకు నీరసం వచ్చింది ''రాధా ! నాకోసం చూడక అన్నం తినెయి నేను సినిమాకెళుతున్నాను'' అంటున్నవాయన్నిచూస్తుంటేవళ్ళు మండింది కాని ఏం చెయ్యను? రాత్రి సినిమా నుంచి రాగానే చెబుదామని సమాధానపడ్డాను

కాని రవి స్నేహితుడు అతనిని వదల్లేదు. ఎవరో చిన్ననాటి స్నేహితుడు హటాత్తుగా కనిపించాడని తీసుకొచ్చాడు. అన్నం తిని హాయిగా కబుర్లు చెబుతూ స్నేహితుడి ప్రక్కన పడుకున్న వారిని చూస్తుంటే కోపం, ఏడుపూ వచ్చాయి. ఉదయం నుంచి ఎన్ని అనుకున్నాను? సాయంత్రం వారు ఆఫీస్ నుంచి రాగానే టిఫిన్ పెడుతూనో, రాత్రి అన్నం పెట్టేటప్పుడో, తిన్న తరువాత వాలు కుర్చీలో కూర్చున్నపుడు చిలకలుఅందిస్తూనో అలా ఎప్పుడో ఏకాంతసేవలలో మెమ్మదిగా పాప విషయం చెప్పి రేపు తెచ్చేసుకుందామనుకున్నాను. నా ఖర్మకాలి ఆ స్నేహితుడు ఈరోజే రావాలా?

ఎవరైనా అడిగితే పాపను యిచ్చేస్తామని చెప్పారు ఆంటీ దేవుడా ఎవరు రాకుండా ఉండాలి. పాపను ఎలా తెచ్చుకోవటం? ఆలోచనలతో నిద్ర పట్టేసట్టుక ఆ రాత్రి గడిపేశాను మర్నాడు రాత్రికిగాని వారికి విషయం చెప్పటం కుదరలేదు.

నేను చెప్పిందంతా శ్రద్ధగా విని ... నీకేమైనా పిచ్చిపట్టిందా? మనకిక పాపలే పుట్టరా? రాజుకు మూడేళ్ళు వస్తేమాత్రం మనమేమన్నా ముసిలాళ్ళమై పోయామా ? ఆయన నిర్ణయం వింటే అరగంట నుంచి మొత్తుకున్నదంతా బూడిదలో పోసిన పన్నీరవుతున్నందుకు బాధగా ఉంది

''కాదండీ! ఆ పాపకు తల్లీ దండ్రీ లేరు చాల బావుంది మనం తీసుకుంటే ఒక అనాధకు ఆశ్రయమిచ్చినట్టు ఉంటుంది. మన పిల్లల్లో కలిసిపోతుంది కూడా'' చివరిసారిగా ప్రయత్నించాను.

''పిచ్చిపిల్లా ! అలాంటి అనాధలు ఈ దేశంలో ఎందరో వున్నారు. రోజుకు ఎంతమంది అనాధలుగా పుడుతున్నారో? వాళ్ళందరికీ నువ్వు ఆశ్రయం యివ్వగలవా? అమ్మవై ఆదరించగలవా ? నీకంత జాలిగా వుంటే కొంచెం డబ్బివ్వు. అసలా హాస్పిటల్‌కెందు కెళ్ళావు? పిచ్చిగా ఆలోచించక పడుకో''చేయి చాచి దగ్గరకు తీసుకుంటూ అన్నారు.

నా మనసులో అశాంతిగా, ఏదో మంటగా ఉంది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఎంత మరిచిపోదామని ప్రయత్నించినా చిన్నారి పాప మరుపుకురావటంలేదు.నిదరాని కళ్ళతో ఆలోచిస్తూ బాధపడుతూ పడుకున్నాను.నా ఆలోచనలతో పనిలేదన్నట్లు తెల్లారిపోయింది.

*   *   *

వారం రోజుల వరకూ కోపంతో రవితో మాట్లాడలేదు పాపను తెచ్చుకోలేనని తెలిసి కూడా పాపమీది మమకారాన్ని చంపుకోలేక పోయాను. రోజూ హాస్పిటల్‌కి వెళ్ళి పాపను ఎత్తుకొని ఆడించి వచ్చేదాన్ని. నా అదృష్టమో పాప దురదృష్టమో పాపకోసం ఎవరూ రాలేదు. పాపకు సరోజ అని నేనే పేరు పెట్టాను. నేను వచ్చే టైముకి నాకోసం కిటికీలో కాచుకుని కూచునేది. నన్నంతదూరాన చూస్తూనే 'అమ్మ అమ్మ' అంటూ కేరింతలు కొట్టేది

రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. పాప నా ఆరోప్రాణంఅయింది. మా ఇంట్లోకి మరో కొత్తమెంబరు వచ్చాడు. క్రితంసారి రెండుసార్లు పాప కావాలనుకున్నాను. కాని ఈసారి మాత్రం పాప పుడుతుందేమో, సరోజమీది మమతతగ్గిపోతుందేమోనని భయపడ్డాను. హాస్పిటల్‌లో నెలరోజులు ఉండాల్సి వచ్చింది. ఈ నెలరోజులు సరోజను వదలి క్షణం ఉండలేదు. పసివాడిని కూడా అంత శ్రద్ధగా చూడలేదేమో! ఇది ఏనాటి అనుబంధమో? ఆరోజు సరోజ పుట్టినరోజు.

హాస్పిటల్ నుంచి వచ్చి వారం రోజులవుతోంది. మొదటి. రెండవ పుట్టినరోజుపండు

## ప్రైవేటు విశ్వవిద్యాలయం!

పశ్చిమ జర్మనీలో నార్త్‌రైన్ వెస్ట్ ఫాలియా రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయానికి ప్రభుత్వ అనుమతి లభించింది. వచ్చే వేసవిలో ఈ విశ్వ విద్యాలయంలో తరగతులు ప్రారంభం కాగలవు. మొదటి సంవత్సరం 300 మంది విద్యార్థులకు ప్రవేశంలభిస్తుంది. ఇతర విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న 80మంది లెక్చరర్లు దీనికి రూపకల్పన చేశారు. దీనికి ప్రభుత్వం నుండి ఎటువంటి సబ్సిడీలు లభించవు. డొనేషన్లద్వారా కావలసిన నిధులను సమకూర్చగలరు. ఐదు సంవత్సరాల సరిపోయేనిధులను ఇప్పటికే సేకరించడం జరిగింది. రూర్ నగర పరిసరాల్లో దీనికి కావలసిన భవంతులను నిర్మిస్తున్నారు.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.
వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700, 1010.




## మమత

గలు సరోజ మా ఇంట్లోనే గడుపుతుంది. సరోజకు కొత్త గౌను తొడిగి హాస్పిటల్ స్టాఫ్‌కు స్వీట్స్ పంచిపెట్టేదాన్ని. ఆ రోజు కూడా పాపను ముస్తాబు చేసి ఇంటికి తీసుకెళ్దామని గౌను, గాజులు, స్వీట్స్ అన్నీ తెచ్చాను. హాస్పిటల్ కెళ్ళి సరాసరి సరోజ ఉండే దగ్గరకు వెళ్ళాను. నన్నుచూడగానే "అమ్మా" అంటూ పరుగునవచ్చే పాప కనుపించలేదు.

ఆంటీ రూంకి తీసుకెళ్ళారని అక్కడి డ్యూటీ నర్స్ చెప్పింది. కొంచెంసేపు ఎదురు చూసి ఇక ఆగలేక నేనే బయలుదేరాను. వరండాలో ఆ చివర మంచుని ఎవరో కారులో ఉన్నవాళ్ళకు టా! టా! చెప్తున్నారు. కారు వెళ్ళిపోయింతరువాత ఆంటీ లోపలికి వచ్చారు నా కళ్ళు సరోజకోసం అసహనంగా వెతుకుతున్నాయి. "నమస్తే ఆంటీ, పాప ఏది ? ఇవాళ సరోజ పుట్టినరోజుగదా ఇంటికి తీసికెళ్తాలి. ఇదు స్వీట్స్! నాకు టైం లేదు. ఈసారి స్టాఫ్‌కు మీరే పంచండి. త్వరగా స రో జ ని వ్వ ం డి" గుక్కతిప్పుకోకుండా మాట్లాడుతున్న నన్నుచూసి ఆంటీ నవ్వుతూ "రాధా! నీకో శుభవార్త చెప్పనా" అంది.

"ప్లీజ్ ఆంటీ శుభవార్తలు తరువాత ముందు సరోజనివ్వండి" పాకెట్స్ పట్టుకొని నిలబడుతూ అన్నాను.

"తొందరపడకు! నిదానంగా కూచుని విను! ఈ రోజు ఓ గమ్మత్తు జరిగింది. సరోజ తండ్రికి ఇన్నాళ్ళకి జ్ఞానోదయం కలిగింది కాబోలు ! కూతురు కోసం వచ్చాడు. ఆమె అడ్రస్ చెప్పమన్నాడు. చనిపోయిందని చెపితే, తన అసమర్థతకు బాధపడ్డాడు. సరోజనైనా యిమ్మని అడిగి తీసికెళ్ళిపోయాడు..." మా ఆంటీ చెబుతున్న తరువాత మాటలు వినిపించలేదు. నా చేతిలోని పాకెట్ జారిపడిపోయింది.

సరోజ వెళ్ళిపోయింది. నమ్మలేకుండా వున్నాను. ఇంకా సరోజ ఎక్కడనుండో "అమ్మా" అని పిలుస్తున్నట్లుగా ఉంది — ఆగని కన్నీరు జలజలా చెక్కిలిపై రాలింది. "ఛా! ఏమిటి రాధా ! నువెప్పుడు బాధపడే దానివిగా, తనకెవరూ లేరని ! సరోజకు ఇప్పుడు కన్నతండ్రి ఉన్నారు లోకంలోని అందరిలాగానే తనూ ఆనందంగా ఉంటుంది బి హాపీ మై చైల్డ్" ఓదార్చింది ఆంటీ.

ఉత్తచేతులతో వెనుతిరిగాను ఇంటికెలా వెళ్ళానో నాకేతెలియదు. మనసంతా శూన్యమైపోయింది. 'పోనీలే కన్నతండ్రి దగ్గర సరోజ అందరిలా పెరుగుతుంది నేనెలాగూ తీసుకొని రాలేను. ఎక్కడో ఒకచోట సరోజ సుఖంగా ఉంటుంది అంతేచాలు'. నన్ను నేనెంత ఊరడించుకున్నా మనసు సమాధానపడలేదు. అన్నం తినకుండా ఏడుస్తూ పడుకున్న నా దగ్గరకు వచ్చాడు మధు వర్షించబోయే మేఘాల్లా ఉన్నాయి వాడి కళ్ళు... "సరోజ వెళ్ళిపోయిందని ఏడుస్తున్నావా అమ్మా. నేను తెచ్చిస్తాగా ఏడవకు" చిట్టి చిట్టి చేతులలో నా కన్నీళ్ళు తుడుస్తున్న వాడిని దగ్గరకు తీసుకున్నాను. కాలం జరిగిపోతోంది. సరోజ జ్ఞాపకం వచ్చినప్పుడల్లా దాని ఫొటోలు ముందు పెట్టుకునేదాన్ని. ప్రతి పుట్టినరోజుకు సరోజ పేరుమీద కొంత డబ్బు, బట్టలు హాస్పిటల్‌కిచ్చేదాన్ని.

ఇది మీకు చాలాఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు "వ్యవహారదర్శిని" అనే తెలుగుపుస్తకం చాలాఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనాఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరివద్ద ఎలాలైసెన్సు తీసుకోవాలి, వివిధజాతుల వివాహ, విడాకులనిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి. ప్రభుత్వ ఉచితఇండ్లస్థలాలు పొందటానికి ఎవరికెలాధరఖాస్తువ్రాసిపంపుకోవాలి, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలుఎలావ్రాయాలి వాటివివిధ నమూనాలు, అనేకచట్టాలవివరాలు ఇలాంటివెన్నో మీకుఉపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300పేజీలపుస్తకం. ధర రూ. 12. పోష్టుఖర్చులదనం. దేశసేవప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగలరావు నగరువద్ద, హైదరాబాదు-500890 కు ఉత్తరంవ్రాసి మీఉపయోగానికోపుస్తకం వి పి. పోష్టుద్వారా పొందండి

# 2

పదహారు సంవత్సరాలు గడిచిపోయాయి. పెద్దవాడు మధు నాగపూర్‌లో బియ్యే చదువుతున్నాడు. తరువాత రాజా బి యస్సీ రఘు ఇంటర్. మధు ఒక్కడే అంత దూరాన వున్నాడు. వాడంటే నాకు కొంచెం ఇష్టం ఎక్కువ. మధును వదలిఉండాలంటే మొదట చాలా బాధపడ్డాను. రెక్కలొచ్చిన పక్షి ఎగరటం సహజం కదా. మొదటిసారి శలవులు యిచ్చినపుడు ఒక్కరోజుకూడా ఆలస్యంచెయ్యకుండా ఇంటికి వచ్చేశాడు.

నాగపూర్ నీళ్ళు ఒంటికిపడి కొంచెం లావెక్కాడు. పచ్చగా, ఆరోగ్యంగా వున్నాడు. మొన్నటిదాకా నా వడిలో ఆడుకున్న మధు హఠాత్తుగా ఎదిగిపోయినట్లుగాఅనిపించింది, తృప్తితీరా చూసుకుని దిష్టి తీసివేశాను. ఆ రాత్రి అక్కడి కాలేజీ కబుర్లు, అక్కడి స్నేహితుల కబుర్లు చెప్పి నవ్వించాడు హాస్టల్‌లో సౌకర్యంగా లేదని వేరే గదిలో మరో ఇద్దరు స్నేహితులతో ఉంటున్నాడట. మధు ఉన్న నెలరోజులు చకచకా గడిచిపోయాయి. వెళ్ళేరోజున వంగి నా కాళ్ళకు దండంపెడుతున్న మధును దగ్గరకు తీసుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాను.

"అమ్మా! నువ్విలా బాధపడితే నేను వెళ్ళను. వెళ్ళినా అక్కడ ఉండలేను" చిన్నపిల్లాడిలా నా భుజంమీద తలవాల్చి అన్నాడు మధు.

"ఛా! లేదురానాన్న వెళ్ళు" కళ్ళుతుడుచుకున్నాను.

"బాగుంది. ఆడపిల్లను అత్తగారింటికి పంపినట్లు ఏమిటీ అప్పగింతలు" నవ్వుతూ వెక్కిరించారాయన. ఆ మాటతో నాకు హఠాత్తుగా సరోజ గుర్తుకొచ్చింది. సరోజకిప్పుడు పెళ్ళీడు వచ్చిఉంటుంది. ఆడపిల్లలు ఎంతలో ఎదుగుతారు. బహుశా పెళ్ళైపోయిందేమో? చీరల్లో ఉన్న సరోజను ఊహించుకుందామన్నా "అమ్మా" అంటూ చేతులుచాచే చిన్నారిపాప రూపు మాత్రమే గుర్తొస్తున్నది ఏం చేస్తూందో, ఎక్కడ ఉందో? ఎలాఉందో నిట్టూర్చాను. మరునాడు సరోజ పుట్టినరోజు చక్కని నైలెక్స్ చీర, దానికి సరిపడే బ్లౌజ్ పీస్ తీసికెళ్ళి ఆంటీకిచ్చాను. మామూలు చిరునవ్వుతో అందుకున్నారు ఆంటీ. మరి రెండు సంవత్సరాలు గడిచిపోయాయి.

మధు చదువు ఇంకో ఏడాదితో అయిపోతుంది వాడికప్పుడే పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. శలవలకు ఇంటికి వచ్చిన మధు ఈసారెందుకో హుషారుగా లేడు. వచ్చిన దగ్గరనుంచి గమనిస్తున్నాను. ఏదో చెప్పలేక బాధపడుతున్నట్లుగా వున్నాడు. ఒకరోజు రాజా, రఘు సినిమాకెళ్ళారు. వారు ఎవరో ఫ్రెండింటికెళ్ళారు. పనంతా అయింది. తీరిగ్గా కూచున్నాను. మధు నా ఒళ్ళో తలపెట్టి పడుకున్నాడు.

"చిక్కిపోయావేరానాన్నా! బాగా చదువుతున్నావా?"

"లేదమ్మా. అమ్మవుకదూ. నీ కళ్ళకింకా పాపాయిలా కన్పిస్తాను"

'నిజమే నాకు చిన్నవాడిలా కనిపిస్తున్నాడు. పిచ్చివెధవ వీడికప్పుడే పెళ్ళేమిటి' అనుకున్నాను.

"అమ్మా"

"ఏమిటి నాన్నా"

"నే చెప్పేది విని నన్ను క్షమిస్తావా అమ్మా"

ఉలిక్కిపడ్డాను. "అంత క్షమించరాని తప్పు చేశావా మధూ!"

"లేదమ్మా! నా దృష్టిలో అది తప్పు కాదు"


"మరి... చెప్పు"

ఒకసారి నావైపు చూసి కళ్ళు దించుకున్నాడు. ఆ కళ్ళలో సన్నని బెదురు. మీసకట్టు వచ్చినా పసితనం వదలని ముఖం. ఏం వినాల్సివస్తుందో! నాలో ఏదో ఆందోళన.

"నాగపూర్‌లో మా ఇంటివారమ్మాయి జ్యోతి. బి.యస్సీ పాసైంది. తల్లిలేదు. తండ్రి ఇంజనీర్. ఆంధ్రాస్ కాదు. తనకు మనసిచ్చాను. మాటకూడా యిచ్చాను నువ్వు నాన్నగార్ని ఒప్పించగలవనే ధైర్యంతో వున్నాను. వాళ్ళ నాన్నగారు మా పెళ్ళికి తొందరపడుతున్నారు. అందుకని.. మరి..."

హఠాత్తుగా మనసు మూగపోయింది. మధు నోటినుండి సరికొత్త సమస్య క్రిందటి క్షణం వరకూ పసివాడిగా కనుపించిన మధు అందుకోలేనంత ఎత్తుగా ఎదిగిపోయాడు. చాలా సేపు మౌనంగా కూచున్నాను. నా జవాబుకోసం నిరీక్షిస్తున్నాడు. ఏం చెప్పాలో తోచలేదు. "నిద్రపో నాన్నా, ఆలోచిస్తాను" లైటార్పి కిందకు వచ్చాను. మధుకు చెప్పానే గానీ నాకారాటంతా నిదలేదు.

"తెలుగు పిల్లకాదు. కులం, మతం అలా ఉంచినా భాష కూడా ఒకటి కాదు. ఆయన ఒప్పుకుంటారా? అసలెలాఒప్పించను.బంధువులంతా ఏమనుకుంటారు. ముఖ్యంగా పరాయి రాష్ట్రపు పిల్లను చేసుకుంటే మధు నాకు దూరమౌతాడేమో?" ఈ ఊహ గుండెల్లో సన్నని మంట రేపుతోంది. ఇది భరించలేను. నాకు ఆడపిల్లలులేకపోవడంతో వాళ్ళపెళ్ళిళ్ళు కావేమోననే భయంలేదు. కాని ఎలా? వద్దని శాసిస్తే, కన్నీరు పెడితే,మధు కాలుకదపలేడు.



కాని ఆ నీలికళ్లలో ఇంక వెలుగు డదు. చిన్నప్పటినుంచి అంతే. సున్నితమైన మనసు వాడిది. వాడు ఇష్టపడింది, నాకిష్టంలేని పని ఏదైనా చెయ్యవద్దని గట్టిగా కసురుతే చేసేవాడు కాదు. కాని ఆరోజంతా ఓడిపోయినట్లు ముఖం దించుకొని దిగులుగా వుండేవాడు. మధు జీవితంలోని అశాంతిని మాత్రం భరించగలనా? అలాగని ఈ పెళ్లికి ఒప్పుకుని అయినవాళ్లందరికీ దూరమై, మచ్చలేని ఈ కుటుంబపు పరువును, వారి మర్యాదను మంటగలపగలనా ? ఎలా ... ఎలా ఈ సమస్యను పరిష్కరించను? ఆలోచనలతో తెల్లారిపోయింది. రోజంతా మధును తప్పించుకుని తిరిగాను మరునాడు మా దూరపుబంధువు ఒకాయన వచ్చి వాళ్లింట్లో పెళ్లని, ముగ్గురు మగపిల్లల్ని ఎలాగూ శెలవులే కదా రమ్మని బ్రతిమలాడి తీసుకెళ్లాడు. వారం రోజుల తర్వాత వచ్చారు ముగ్గురూ. వారం రోజుల వ్యవధి దొరికిందిగాని నా ఆలోచనలకు అంతు చిక్కలేదు. ఒకవైపు మధు భవిష్యత్తు, మరోవైపు కుటుంబ పరువు ప్రతిష్ఠలు.

"అమ్మా ! వారం రోజులకే ఇంత చిక్కిపోయావేం" అన్నం తింటూ అడిగాడు రాజా.

"అన్నయ్య మీద బెంగ కాదమ్మా" చిలిపిగా అన్నాడు రఘు.

"నీ మొహంలే తిను" ఆలోచనతో మానసికంగా అలసిన నేను శారీరకంగా చిక్కినట్లు కనుపించానేమో. ఒకసారి నా వైపు చూసి తలదించుకున్నాడు మధు.

"క్షమించమ్మా ! నా వల్లనే కదూ" అన్నట్లున్నయ్యా చూపులు.

ఆ సాయంత్రం వంటపనిలో బిజీగా వున్నా రా దగ్గరకు వచ్చాడు మధు.

"ఏం కావాలిరా !"

"ఉత్తరం వచ్చిందమ్మా !"

"ఉత్తరమా. అక్కడ పెట్టు !"... ఏదో పనిలో వున్నా నేను చాలాసేపటి వరకూ ఆ ఉత్తరాన్ని చూడలేదు. విప్పాను.

డియర్ మధూ

రేపు మూడున్నర ఎక్స్‌ప్రెస్‌కి వస్తున్నాను, రిసీవ్ చేసుకో. మర్చిపోకు. ఎక్స్‌ప్రెస్ మూడున్నరకు.

నీ జ్యోతి'

గులాబిరంగు కాగితం మీద ఆకుపచ్చని అక్షరాలు ముద్దుగా, పొందికగా ఉన్నాయి.

## మ మ త

ఉత్తరం ప్రక్కన పెట్టి పనిలో మునిగిపోయాను. మధ్యాహ్నం రెండైంది. నిద్రపోతున్న మధును లేపుదామని గదిలో కెళ్లాను. పరీక్షగా చూడలేదుగాని పిచ్చివెధవ చిక్కిపోయాడు. బుగ్గలపై కన్నీటి ధారలు, నా గుండెల నెవరో నొక్కుతున్నట్లుగా బాధ పడ్డాను. మధు కన్నీరు పెట్టటం అరుదైన విషయం. ఎలాంటి బాధనైనా మౌనంగా భరిస్తాడు ఈ ఉదాహరణ చాలు మధు హృదయంలో జ్యోతికి ఉన్న స్థానం ఏమిటో చెప్పటానికి.

"మధూ లే నాన్నా" నెమ్మదిగా తల మీద చెయి వేశాను. ఉలిక్కిపడి లేచాడు. "లేచి ముఖం కడుక్కోనిరా. టిఫిన్ తిందువుగాని, రెండైంది స్టేషన్ కెళ్ళాలిగా" మధు కళ్లల్లో ఇంద్ర ధనస్సు లాంటి మెరుపు. నిట్టూర్చాను.

ఆ అమ్మాయి ఎవరైనా ఎలాంటిదైనా మధు స్నేహితురాలు. ఇంటికొచ్చిన ఆడపిల్లను అవమానించ కూడదు. తరువాత సందర్భాన్ని బట్టి చూసుకోవచ్చు. చదువు నేర్పిన సంస్కారం నాలో మాసిపోలేదు. ఇంతలో ఫోన్ మ్రోగింది.

"హలో"

"హలో రాధా. సరోజ వస్తోంది చూస్తావా."

"ఆంటీ... ఆంటీ ... ఏమిటి మీరంటున్నది, సరోజ. నా పాప వచ్చిందా ? ఇప్పుడే వచ్చిందా. వస్తున్నాను ఆంటీ"

"ఓహో...రాధా...తొందరపడక. సరోజ రేపు వస్తుంది. రేపుదయం రా."

ఒక్కక్షణం నీరసంగా అనిపించింది. ఇంతలో గుమ్మంలో టాక్సీ ఆగింది. ఫోన్ పెట్టేసి వీధిలోకి నడిచాను. మధు వెనుక తల వంచుకొని వస్తోంది ఆ అమ్మాయి. సన్నగా, తెల్లగా, నాజూగ్గా, చిన్న పెదలతో, ఆకర్షణీయంగా ఉంది జ్యోతి. అందరికీ పరిచయం చేశాడు. "మా అమ్మ"

కళ్లనిండుగా ఆనందం నింపుకుని "నమస్తే" అంది వినయంగా.


ఆ కళ్లలో సరోజ కనుపించింది. లోపలికి తీసుకెళ్ళాను. మరునాడు ఆంటీ ఫోన్‌కాల్ కోసం చూస్తున్నాను. జ్యోతి, మధు, రఘూ, రాజా ఎక్కడికో వెళ్లారు. గణగణా మ్రోగింది ఫోన్.

"హలో" గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి


"రాధా. సరోజ వచ్చింది రా"

ఆనందంతో చేతిలోని రిసీవర్ జారిపోయిందనుకున్నాను ఒళ్ళంతా చెమట పట్టేసింది. అంతు తెలియని సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయినాను.

"ఎన్నాళ్లకు పాపను చూడబోతున్నాను. నా పాప నన్ను గుర్తిస్తుందా ? అమ్మ




లాసా
స్పెషల్ టీ
లంసా
చాక్లెట్ టీ
ఒకసారి ప్రయత్నించి రుచి
చూడండి, మళ్ళీ వదలిపెట్టరు
నీలగిరి టీ
ఎంపోరియం
మోజాంజాహి మార్కెట్, హైదరాబాదు.




మా అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, ఖాతాదారులకు
దీపావళి అభినందనలు

ఈ దీపావళికి మీరు అభివృద్ధి. ఆరోగ్యము, సంపద,
సంతోషములు కలుగజేయాలని
మస్తానా దర్బార్ బత్తి సుప్రీం మస్తానా
మనసా కోరుతున్నది.




a quality product by:
MYSORE-I-AGARBATHI
WORKS. SECUNDERABAD.


## మమత

అంటూ దగ్గరకు వస్తుందా లేక దూరం నుంచే నమస్తే...ఊహు అలా కాకూడదు'' టాక్సీలో హాస్పిటల్ దగ్గరకు వచ్చాను. పరుగెడుతున్నట్లు ఆంటీ రూంలోకి వచ్చిన నాకు అక్కడ ఆంటీ ఒక్కరే కనుపించారు.

"నమస్తే ఆంటీ! పాప ఏది..." త్వరగా రావటంవల్ల ఆయాస పడ్డాను. మామూలు చిరునవ్వుతో చూస్తూ!

"కూర్చో... కూర్చో... ఈ నీళ్ళు త్రాగి అలసట తీర్చుకో ముందు'' అన్నారు ఆంటీ. గటగటా నీళ్ళు త్రాగి ... ''చూపండి'' అన్నాను. ఇద్దరం మరో రూంలోకి వెళ్ళాము.

''ఇదిగో నీ పాప''

మధు ప్రక్కన కూర్చున్న జ్యోతి అయోమయంగాచూస్తోంది. నాకర్థంకాలేదు.

"సరోజా, ఈమే నువ్వు చూడాలని వచ్చిన అమ్మ''

ఆంటీ మాటలతో ఈ లోకంలోకి వచ్చాను. రెండడుగులు వేశాను ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్లుగా అనిపించింది. నీళ్ళు నిండిన కళ్ళకు మసగ్గా కనుపించింది. ఇన్నాళ్ళూ జ్యోతి పేరుతో పెరిగిన సరోజ, చేతులు చాచేలోగా కుప్పకూలిపోయాను. తిరిగి కళ్ళు తెరిచేసరికి సోఫా మీద వున్నాను. ముందుగా కనిపించింది సరోజ. పదహారేళ్ల మమతా ఒక్కసారి గుండెల్లో పొంగింది. ఆర్తిగా చేతులు చాచాను.

"అమ్మా—అమ్మా..."అంటూ సరోజ నా కౌగిలిలో వాలిపోయింది. చిన్నారి సరోజ "అమ్మా'' అన్నట్లుగా అనుభూతి చెందాను. పిచ్చిగా గుండెల కదుముకుని కన్నీటితో తడిపేశాను. నా కెంతో తృప్తిగా, గర్వంగా, ఆనందంగా ఉంది.

"రాధా! ఈ రోజు నీకు పండుగ కదూ'' నవ్వుతున్న ఆంటీ నా కళ్ళకు దేవతలా కనుపించారు... "ఆంటీ మీకొక శుభవార్త. ఈ సరోజే నా ఇంటికి కోడలుగా వస్తోంది, చిన్నప్పుడు కూతురుగా ఇక్కడనించి తీసుకెళ్దామని ప్రయత్నించి, వారి మాటలు కాదనలేక పోయాను. సరోజకు దూరమై బాధ పడ్డాను. ఇప్పుడు నా బాబు మధు తోడు ఉన్నాడు. అందుకే సరోజను నా ఇంటికి దీపంగా చేసుకుంటున్నాను.'' మధు, సరోజల ముఖాలు ఆనందంతో వెలిగాయి.